క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



నాగులకట్టకు పూజలు చేసిన దృశ్యం

మద్దికెర : శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా స్థానిక రాంనగర్ కాలనీవాసులు నాగుల కట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మహిళలు నియమ నిష్టలతో ఆయా దేవాలయాల్లో నాగ ప్రతిమలకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆస్పరి: స్థానిక ఆలయంలో మారెమ్మవ్వ, రామతీర్థంలో వెలసిన రామలింగేశ్వర స్వామి, గాయత్రీ మాత, తంగరడోణలో చింతలమునిస్వామి, నల్లారెడ్డి స్వామి, కైరుప్పలలో వీరభద్ర స్వామి ఆలయాల్లో అమావాస్య సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హొళగుంద: శ్రావణమాస చివరి వారం, అమావాస్య సందర్భంగా మండలంలోని దేవరగట్టు క్షేత్రంలో మాళమల్లేశ్వరస్వామి మూలమూర్తులకు జలాభిషేకాలు, సుప్రభాతసేవ, రుద్రాభిషేక, బండారార్చన, కుంకుమార్చన, మహా మంగళహారతి, అర్చనలతో పాటు ఇతర ప్రత్యేక పూజలను నిర్వహించారు. హొళగుందలో సిద్దేశ్వరస్వామి, సాయిబాబ, సాయి బన్న, చిణిగితాతా దర్గాల్లో పూజలు చేశారు.

10 నుంచి 'పొలం పిలుస్తోంది'

పత్తికొండ(తుగ్గలి): వర్షాల నేపథ్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ఈనెల 10వ తేదీకి వాయిదా పడినట్లు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు మోహన్ విజయకుమార్ సోమవారం తెలిపారు. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సి ఉన్న కార్యక్రమం వర్షాల కారణంగా వాయిదా వేస్తూ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఈనెల 10 నుంచి ప్రతి మంగళ, బుధవారం రోజూ రెండు చోట్ల కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ, అనుబంధ విభాగాల అధికారులు, సిబ్బంది పొలాలను సందర్శించి గ్రామసభలు చేపట్టాలని చెప్పారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా స్వర్ణలత



మద్దికెర: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలతకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కార్యాలయ అధికారులు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ నరసింహమూర్తి ఆగస్టు 31న పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఏఓకు బాధ్యతలు అప్పగించారు.

పంటలను సంరక్షించుకోవాలి



వేరుశనగ రైతుకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

మద్దికెర : అధిక వర్షాలకు సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటించి పంటలను సంరక్షించుకోవాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి, డాట్ సెంటర్ శాస్త్రవేత్త సుజాత సూచించారు. సోమవారం మద్దికెర పరిసరాలలో పత్తి, కంది, వేరుశనగ, మిరప, వరి, సజ్జ తదితర పంటలను పరిశీలించారు. ఏఓ రవి, వ్యవసాయ సహాయకులు రాణి, జాకీర్ హుసేన్ రైతులు ఉన్నారు.

దేవనకొండ: అలారుదిన్నె గ్రామంలో నీటి ముంపుకు గురైన పత్తి, టమాట పంటలను సోమవారం ఏరువాక కేంద్రం కర్నూలు శాస్త్రవేత్త సుజాత, కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి డైరెక్టర్ రాఘవేంద్ర, దేవనకొండ ఏఓ సురేష్‌బాబు పరిశీలించారు. వారు మాట్లాడుతూ పంటల్లో యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు. పత్తి నీటి ముంపుకు గురైనప్పుడు మురుగునీటిని తీసివేయడంతో పాటు, ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర నీటికి లేదా 10 గ్రాములు యూరియాని లీటర్ నీటిలో కలుపుకుని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారీ చేసుకోవాలని వివరించారు. ఏఈఓ జయరామ్, రైతులు ఉన్నారు.

పొలం విషయంలో ఘర్షణ

తుగ్గలి : పొలం విషయంపై సోమవారం బొల్లవానిపల్లికి చెందిన రైతులు ఘర్షణ పడ్డారు. గ్రామానికి చెందిన నాగభూషణరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజగోపాల్, నారాయణస్వామి మధ్య మాటామాటా పెరిగి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఒకరినొకరు కొట్టుకున్నారు. ఘర్షణలో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలు తుగ్గలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

దేవనకొండ: మండల కేంద్రంలో వీధిలైట్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ధర్నా నిర్వహించారు.

నేడు ఆలూరులో జాబ్ మేళా

ఆలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం 10-30 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభం అవుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వృత్తి నైపుణ్యాభివృద్ధి సంస్థ నియోజకవర్గ సమన్వయకర్త వీరేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.











పత్తికొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాగరత్నమ్మ,మురళీధర్‌రెడ్డి , తుగ్గలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మద్దికెరలో నివాళులర్పిస్తున్న నాయకులు, ఎం.అగ్రహారం గ్రామంలో..

అందరి మదిలో మహానేత

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు

పత్తికొండ(తుగ్గలి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా జరుపుకున్నారు. మహానేత సేవలను స్మరించుకుని నివాళులర్పించారు. స్థానిక పోస్టాఫీసు సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎంపీపీ ఎస్. నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాస్, బీసీ సెల్ నాయకులు సోమశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, మండల అధ్యక్షుడు నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. టీఎండీ హుసేన్, ఎంఎస్ మధు, శ్రీకాంత్‌రెడ్డి, నజీర్, పాల్‌బాషా, రంగన్న, వెంకటేశ్వర రెడ్డి, నెట్టేకల్లు, భాస్కర్‌నాయక్, హనీఫా, మహమ్మద్, సుంకన్న పాల్గొన్నారు.

చక్రాల్ల రోడ్డులో..

పట్టణంలోని చక్రాల్ల రోడ్డు కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేత పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఎంపీటీసీ సభ్యురాలు అనిత, గోవిందు, కోటేశ్వరరావు, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.



హాలహర్విలో నివాళులర్పిస్తున్న నాయకులు

తుగ్గలి : వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం తుగ్గలిలో ఆయన విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, ఆర్ మోహన్‌రెడ్డి, ఎం మోహన్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎంపీపీ నాగప్ప, సర్పంచ్‌లు ప్రభాకరరెడ్డి, మనీంద్ర, ఎంపీటీసీ సభ్యుడు రాజు, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఆలూరు/ఆలూరు రూరల్: అభివృద్ధి,సంక్షేమంతో పేదల గుండెల్లో గుడి కట్టుకున్న దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని మండలంలో సోమవారం జరుపుకున్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదవాడికి విద్య, నాణ్యమైన వైద్యం, అన్నదాత సంక్షేమానికి ఆయన చేసిన కృషి చాటిన ఘనత దివంగత నేత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఈరన్న, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిశోర్,మండల కో-కన్వీనర్ వీరేష్, నాయకులు అరికెర వెంకటేషులు,వెంకటేష్, ఎల్లప్ప,శివ, సోమశేఖర్, మాదన్న, రాజశేఖర్ రెడ్డి, మాలా, గుండయ్య, ఈరన్న, గజ్జలప్ప, వరుణ్, రామలింగ,తిక్కన్న ఉన్నారు.

మద్దికెర : జెడ్పీటీసీ మురళీధరరెడ్డి, సర్పంచులు మల్లికార్జున, విజయుడు తదితరుల ఆధ్వర్యంలో వై ఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ మహేశ్వరరెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశులు, సుధాకర్, భద్రయ్య, పక్కీరప్ప, శ్రీనివాసులు, రామలింగారెడ్డి, దస్తగిరిగౌడ్ పాల్గొన్నారు.

చిప్పగిరి: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుసినే శ్రీరాములు,సురేష్ రెడ్డి, లోకనాథ్, ఓబులేసు, నాగప్ప,సుంకన్న, మల్లికార్జున, ధర్మేంద్ర పాల్గొన్నారు.

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు గోవర్ధన, మూలింటి రాఘవేంద్ర, సుంకర రామాంజనేయులు, అశోక్, పురుషోత్తమరెడ్డి, రాజన్నగౌడ్, తిమ్మప్ప, ప్రకాష్, కౌలుట్లయ్య, మసాల ప్రకాష్, శివారెడ్డి, నాయుడు, రంగన్న, బాలరాజు, మల్లేష్, నాగేంద్ర, ప్రభాకర్, మేఘనాథ్, శేఖర్‌రెడ్డి, సూరి పాల్గొన్నారు.



ఆలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

దేవనకొండ: మండల కేంద్రంతో పాటు మండలంలోని తెర్నేకల్, పి.కోటకొండ గ్రామాల్లో సోమ వారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఎమ్మెల్యే సో దరుడు వెంటకేష్, జెడ్పీటీసీ రామకృష్ణ, మండల క న్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు దివాకర్‌నాయుడు, నిజాల్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నారాయణ రెడ్డి,ప్రేమనాథ్‌రెడ్డి, మధుమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈశా, ఎస్కే గిరి, కోగిలతోట శేషప్ప, ఎంపీటీసీలు మల్లికార్జున, కెంచప్ప, హనుమప్ప, శివన్న, రవిస్వామి, పంపాపతి, విరుపాక్షరెడ్డి, సోమిరెడ్డి, షేక్షావలి, మల్లయ్య, కృష్ణయ్య, నాగరాజు, పల్లిఈరన్న, రమేష్, శేఖర్, వెంకటేష్, సిద్దయ్య, రఫీక్, లక్ష్మన్న, సిద్ధప్ప పాల్గొన్నారు.

హాలహర్వి: స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు రామిరెడ్డి, పరశురామ్ , కో కన్వీనర్ మల్లికార్జున, అర్దగేరి శ్రీనివాసులు, పరశురామ్, రామకృష్ణ, దరగప్ప, బాపురంకృష్ణ, శివరాజ్గౌడ్, సుంకన్న, గోపాల్, నాగ, పెద్దింటి బాబు, ఎంపీటీసీ గాదిలింగప్ప పాల్గొని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

ఆలూరు: బడుగు, బలహీన వర్గాల గుండెల్లో నేటికీ వైఎస్సార్ నిలిచి ఉన్నారని ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి అన్నారు. సోమవారం వైఎస్సార్ జిల్లా పులివెందల నియోజకవర్గంలోని ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఆయన పాలనను కొనియాడారు.





చిప్పగిరిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం, ఆస్పరిలో..



దేవనకొండలో..



హొళగుందలో..



పెరవలిలో..

గణేష్ ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు

ఆలూరు: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలను తీసుకుంటామని పత్తికొండ డీఎస్పీ బి.వెంకటరామయ్య తెలిపారు.స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆలూరు ఎస్ఐ సి.వి నరసింహులు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే విగ్రహాల ఏర్పాటు అనుమతి మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోవింద్ సింగ్ ,ఎంపీడీఓ అల్లబాకాష్, సీఐ కె.శ్రీనివాసనాయక్, హాలహర్వి ఎస్ఐ చంద్ర, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ..

ఆలూరు గ్రామంలో వీరేష్ యువకుడిపై రంగయ్య అనే యువకుడు దాడిచేసి చెయ్యి నరికిన కేసు ఘటనపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా డీఎస్పీ సోమవారం ఆలూరు సీఐ కె.శ్రీనివాసనాయక్, ఎస్ఐ సి.వి నరసింహులు ఆధ్వర్యంలో కేసుపై విచారణ చేశారు.



ఆలూరులో మాట్లాడుతున్న పత్తికొండ డీఎస్పీ బి.వెంకటరామయ్య

హొళగుంద: త్వరలో జరిగే వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య నిర్వాహకులను కోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాలనరసింహులు ఆధ్వర్యంలో ఆలూరు సీఐ శ్రీనివాసనాయక్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలతో సమావేశం నిర్వహించారు. దిగువ కాలువ, నిమజ్జన ప్రాంతాల్లో లైట్లు, ఊరేగింపు మధ్యలో భక్తులకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. మద్యం సేవించి అల్లరి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

దెబ్బతిన్న పంటల గుర్తింపు

చిప్పగిరి: రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వేసిన పంటలు దెబ్బతిన్నాయని పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఏడీఏ సునీత ఆధ్వర్యంలో మండలంలోని నంచర్ల గ్రామంలో డ్రోన్ సహాయంతో ఏరియల్ సర్వే నిర్వహించి ఫొటోలు, వీడియోలు తీశారు. నివేదిక రూపొందించి జిల్లా ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.



నంచర్లలో డ్రోన్ సహాయంతో దెబ్బతిన్న పంటలు గుర్తిస్తున్న అధికారులు

ముఖద్వారం ప్రారంభం

హొళగుంద: మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో వెలిసిన పోతులింగేశ్వరస్వామి ఆలయ ముఖద్వారాన్ని గ్రామ పెద్దలు సోమవారం ప్రారంభించారు. దాతలు దుశ్యాసరెడ్డి తనయులు బొజ్జా రెడ్డి, యంకప్పరెడ్డి రూ.8 లక్షలకు పైగా ఖర్చు పెట్టి ముఖద్వారాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తి కావడం, సోమవారం ఆలయ ప్రధాన పూజారి రామలింగ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ జెడ్పీటీసీ తిమ్మారెడ్డి చేతలు మీదుగా ప్రారంభించారు.



పోతులింగేశ్వరస్వామి ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సమయపాలన పాటించరా?

చిప్పగిరి: మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు సమయపాలన పాటించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. మండలంలోని దౌల్తాపురం ,డేగులపాడు,నేమకల్లు తదితర గ్రామాల నుంచి సోమవారం ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ఉదయం 11.30 సమయంలో వచ్చారు. కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ మినహా ఏ ఒక్కరూ కనిపించక పోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదూరు ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తే సిబ్బంది లేకపోతే తమ బాధలు ఎవరితో చెప్పుకోవాలని ప్రశ్నించారు.



అధికారులు రాలేదంటున్న దౌల్తాపురం గ్రామ వాసి మేకల రామాంజి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అధికారులకు సూచనలిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు

హాలహర్వి: కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు వాగులు, వంకల్లో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండేలా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు ఎంపీడీఓ, ఎమ్మార్వోలను ఆదేశించారు. సోమవారం ఆయన ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాలను తనిఖీ చేసి, అధికారులతో సమావేశమయ్యారు. కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండి సేవలు అందించాలని చెప్పారు. తహసీల్దార్ నజ్మాబాను, ఈఓపీఆర్డీ మల్లికార్జున, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


కమనీయం లింగేశ్వర స్వామి రథోత్సవం



నాగనాథ లింగేశ్వర స్వామి

ఆలూరు రూరల్: మండలంలోని మొలగవల్లి గ్రామంలో వెలసిన నాగనాథ లింగేశ్వర స్వామి రథోత్సవం కమనీయంగా సాగింది. ఏటా శ్రావణ మాసం చివరి సోమవారం స్వామి వారి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం ఉదయం ఆలయ అర్చకులు ప్రసాద్, బాబన్న స్వామి వారికి గంగ పూజ, కుంకుమార్చన, రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తుల జయ జయధ్వానాల మధ్య ఎదురు బసవన్న గుడి వరకు రథాన్ని లాగారు.

హాలహర్వి: గూళ్యం గ్రామ సమీపంలో వేదావతి నది ఒడ్డున వెలిసిన శ్రీ దిబ్బల సోమేశ్వరస్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి మహారుద్రాభిషేకం, గణపతి, రుద్ర, దుర్గ, మృత్యుంజయ హోమం, గంగిపూజ, ఆకుపూజ, పుష్పాలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు వేద పండితులు మంజునాథ్, విజయకుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. జంగమరహోసల్లి శ్రీ షబ్ర అజాతశంభులింగ శివాచార్యుల సమక్షంలో స్వామివారికి పూజలు జరిపించచారు. సాయంత్రం వేలాదిమంది భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథాన్ని లాగారు. ఎస్ఐ చంద్ర ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



మొలగవల్లిలో లింగేశ్వర స్వామి రథోత్సవం



గూళ్యం వద్ద దిబ్బల సోమేశ్వరస్వామి రథోత్సవం

విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించండి

చిప్పగిరి: మండలంలోని గ్రామాల నుంచి విద్యుత్ వినియోగదారుల నుంచి ఏదైనా సమస్యలపై ఫోన్ కాల్స్ వస్తే తక్షణమే స్పందించాలని ఏఈ ఉలిగన్న లైన్‌మన్‌లకు సూచించారు. సోమవారం స్థానిక విద్యుత్ కేంద్రంలో లైన్‌మన్‌లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్న కారణంగా పలు విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైన్ ఇన్‌స్పెక్టర్,రంగస్వామి పాల్గొన్నారు.

పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

పత్తికొండ(తుగ్గలి) : కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఏరువాక డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త సుజాతమ్మ, కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర సూచించారు. సోమవారం పత్తికొండ, చిన్నహుల్తి, పెద్దహుల్తి, జూటూరులో రైతులు సాగు చేసిన పంట పొలాలను పరిశీలించారు. కురుస్తున్న వర్షాలకు పత్తి, వేరుశనగ, మిరప, ఉల్లి తదితర పంటల్లో తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఏఓ వెంకటరాముడు, వీహెచ్ఏ సుమలత, ఎంపీఈవో రాధాబాయి ఉన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



గిడ్డయ్య (ఫైల్)

దేవనకొండ: మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన మునగాల గిడ్డయ్య (31) సోమవారం ఉదయం 6 గంటలకు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. గ్రామానికి చెందిన మునగాల గిడ్డయ్య తనకున్న రెండు ఎకరాల పొలంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నాడు. రెండు సంవత్సరాల నుంచి పంటలు సరిగా రాక, సొంత పొలంలో బోర్లు వేసినా నీరు పడకపోవడంతో దాదాపు రూ.6 లక్షలు దాకా అప్పు చేశాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక సోమవారం ఇంటి వద్ద పురుగు మందు తాగి అపస్మారకస్థితిలోకి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. మృతుడి భార్య మునగాల జయసుధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

కృష్ణగిరి: గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వీఆర్వోలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పొలాలకు సంబంధించిన సమస్యలపై నిత్యం రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, సమస్యలను పూర్తిస్థాయిలో విచారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. ప్రతి పనికి సంబంధించి అన్ని ఆధారాలతో దరఖాస్తు ఉంటేనే అమోదించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజా వేదికలో వచ్చే దరఖాస్తులను కూడా సకాలంలో పరిష్కరించాలని చెప్పారు.

శుద్ధజలం సరఫరా చేయండి

హొళగుంద: స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించకుండ కలుషిత నీటిని సరఫరా చేస్తున్నరని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజీపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు చిదానంద, మండలధ్యక్షుడు ప్రసాద్ సోమవారం డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న ఫిల్టర్‌బెడ్ పని చేయడం లేదని అధికారులు ఎల్లెల్సీ నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.